RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 217 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ మంగళవారం, జులై 29 , 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :217 Rangareddy Editor: Ganji Venkatesh Tuesday, July 29, 2025 Pages:8 Price: 3/-

## బనకచర్ల పనులు చేపట్టలేదు

■ రాజ్యసభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ,జులై28(పద్మక్రాంతి):

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ- రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్

3 లో



## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

■ ట్రంప్ జోక్యంపై పరోక్షంగా లోక్‌సభకు జైశంకర్ వివరణ

న్యూఢిల్లీ,జులై28(పద్మక్రాంతి):

భారత్-పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు.

3 లో

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం



శ్రీనగర్,జూలై28(పద్మక్రాంతి):

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని

3 లో

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

- కార్యకర్తలతో కలిసి సమావేశాలు
- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు



హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో

3 లో



## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలు

అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి

హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో , టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను

మిగతా 3 లో

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

■ అభినందించిన సిఎం రేంవత్ రెడ్డి

హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):



ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్-ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విష-యమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు.





3 లో

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి
- నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

- పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనలు

న్యూఢిల్లీ,జులై28(పద్మక్రాంతి):



బీహార్ ఓటర్ల జాబితా సవరణ పై వరుసగా సోమవారం కూడా నిరసనలు కొనసాగాయి. అసాధారణ రీతిలో పార్లమెంట్ భవన ఆవర-ణలో పలు ప్రతిపక్ష పార్టీలు సవరణకు వ్యతిరేకంగా నిరసనలకు దిగాయి. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్, ఎస్‌పి నాయకులు

3 లో



## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):

మోడీని స్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు-కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు.

మిగతా 3 లో

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు

కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన

సంగారెడ్డి,జూలై28(ఆరెన్ఎ):

సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెపా-ౖరు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో



అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్

మిగతా 3 లో



## గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

- సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి
- సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు

అమరావతి,జూలై28(ఆరెన్ఎ):

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే

మిగతా 3 లో



## గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

- వెంటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
- నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమమల సమీక్ష

హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):

జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశ-ారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని,

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

# అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్ననికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసుకోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

## అధికారంలో ఉన్నప్పుడే జాగ్రత్తలు అవసరం





**న్యూఢిల్లీ,జూలై28(పద్మక్రాంతి):** అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్దిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఅ పోతున్నారు.

# పారిశుధ్య పనులకు పెద్దపీట

## ▪ సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం



**విజయవాడ,జూలై28(పద్మక్రాంతి):** ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్నాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయ-త్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

## నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా



**న్యూఢిల్లీ,జూలై28(పద్మక్రాంతి):** పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవు-తుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు. ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'. ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస-్తున్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

మొదటి పేజీ తరువాయి

వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..?
కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు



ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జులై28(పద్మక్రాంతి):**

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. మే 10వ తేదీన సమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.
ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు.
ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయటపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు.

# గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

మొదటి పేజీ తరువాయి

రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జులై28(పద్మక్రాంతి):**

తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా




ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకులైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టినట్లు తెలుస్తోంది. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు.

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు. ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సర్ కటౌట్లను చింపివేశారు. సర్‌పేరిట వెలిసిన చెత్త బుట్టల్లో ముక్కలు పడేశారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిషతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకుందని, ఎన్నికల సంఘం పావు అయిందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గే ,టిఎంసి ఎంపిలు డెరెక్ ఓ బ్రెయిన్ , డిఎంకె ఎంపి కనిమొళి ఇతరులు ఈ పక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ నినాదాలకు దిగారు. వారికి ప్రతిపక్ష ఎంపీలంతా వంత పలికారు. దీనితో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సర్‌తో ప్రజాస్వామ్య హననం అంటూ భారీ స్థాయిలో కటౌట్లను పట్టుకుని ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో ప్రదర్శనకు దిగాయి. దీనితో భద్రతా సిబ్బంది అప్రమత్తం కావల్సి వచ్చింది. స్టాప్ సర్ అంటూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగడం ఇది ఐదోరోజు అయింది. పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపీలు గుమికూడారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆర్జేడీ, వామపక్షాల ఎంపిలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనితో ఇండియా కూటమి సంఘటిత వైఖరి స్పష్టం అయింది. ఈ నిరసనలలో ఆప్ ఎంపిలు కన్పించలేదు. అణగారిన వర్గాల ఓటు హక్కును హరించివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీనిని అడ్డుకుని తీరుతామని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంట్ ఉభయసభల్లోనే కాకుండా వెలుపల కూడా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఉధృతం చేయడంతో సర్ వ్యవహారం ఇక ఎటు నుంచి ఎటు దారితీస్తుందనేది వెల్లడికాని పరిస్థితి ఏర్పడింది.

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేదు

అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22- జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్
విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టుపట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తు విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# నాడు మూతపడిన పాఠశాల నేడు విద్యార్థులతో కల కల



మాడుగుల, జులై 28 (పద్మక్రాంతి)

గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులు లేక పాఠశాల మూగబోయింది. ఉపాధ్యాయుల కృషితో నేడు కుభ్యతండలో విద్యార్థులతో పాఠశాల కళకళలాడుతుంది. కుభ్యతండ గ్రామ పంచాయతీలో ఉన్న పాఠశాల ప్రాథమిక పాఠశాలలో నూతన ఉపాధ్యాయుల ద్వారా పాఠశాలకు 25 మంది విద్యార్థులతో ఈ సంవత్సరం మళ్లీ పాఠశాల పున ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి తల్లిదండ్రులను ఒప్పించి, పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన తీరును ఉపాధ్యాయులపై ప్రశంసలు కురిపిస్తున్నారు గ్రామస్తులు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, ఉపాధ్యాయురాలు స్వప్నలకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల విద్యాధికారి సర్దార్ నాయక్, జిహెచ్ఎం సుదర్శన్, సిఆర్పి మధులను అభినందించారు.

# ఘనంగా మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి



మాడుగుల, జులై 28 (పద్మక్రాంతి)

మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 6 వ వర్ధంతి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా పూలమాలలకు సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల పార్టీ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అనేపాక జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, మాజీ ఎంపిటీసీలు కొత్త పాండుగౌడ్, దేవయ్య గౌడ్, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని శరత్ రెడ్డి, సూదిని శ్రవణ్ రెడ్డి, గౌని అరవిందు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, కాట్ల అచ్చయ్య, ఎమ్మె శ్రీనివాస్, మన్నవిష్ణు, అన్నపాక నరసింహ, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, మాడుగుల మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ బాబా, మెట్టు మహేష్ గౌడ్, మారేపల్లి శివ గౌడ్, గండికోట వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో మహంకాళి యూత్

# "ఫలారం బండి"

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్, కొత్త చందర్ గౌడ్**



మేడిపల్లి, పద్మక్రాంతి:

బోనాల పండుగ సందర్భంగా చెంగిచెర్ల లో మహంకాళి యూత్ అసోసియేషన్, ఏర్పుల కళ్యాణ్ ఆధ్వర్యంలో "పలారం బండి" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కొత్త విక్రం గౌడ్ మహంకాళి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిల్ల మైసమ్మ బోనాలకు పాల్గొనాలి.

- మట్ట వెంకటయ్య గౌడ్ కు ఆహ్వానం.



పద్మక్రాంతి, జులై 28, కల్వకుర్తి ప్రతినిధి )

వెల్దండ మండల కేంద్రంలో ని వెంకటయ్య గౌడ్ నివాసంలో గ్రామానికి చెందిన యువకులు హైదరాబాదులో స్థిరపడడం జరిగింది. ఆగస్టు 3 తేదీ సాయంత్రం జరిగే బోనాల జాతర పలారం బండి కార్యక్రమంలో పాల్గొనాలి అని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగి%శీ%ది. ఈ సందర్భంగా ఆనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్**



మేడిపల్లి, పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 04, రోడ్ నెంబర్ 01 లో నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త దుర్గమ్మ మాట్లాడుతూ డివిజన్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పదవులతో నిమిత్తం లేకుండా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం డ్రైనేజీ లైన్స్ శాంక్షన్ చేపించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, కొత్త కిషోర్ గౌడ్ లకు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతకార్యక్రమంల. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పడతమ్ లోకేష్, అక్బర్, కాలనీ అధ్యక్షుడు రూపని విష్ణు, ఉపాధ్యక్షులు రాజు, జయశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎం దయాకర్ రెడ్డి, లక్ష్మణ్, ట్రెజరర్లు సంపత్, సుదర్శన్ రావు, ఆలయ చైర్మన్ వల్లపు శ్రీనివాస్, మద్ది రెడ్డి అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# 100 కిలోమీటర్ల పరుగుపందెం పూర్తి చేసిన శాంతివనం రన్నర్స్

**పూణేలో నిర్వహించిన పరుగు పందెంలో పాల్గొన్న దుబ్బ కిషన్, నాగభూషణం, వరదరాజులు**

మేడిపల్లి, పద్మక్రాంతి:



100 కిలోమీటర్ల పరుగు పందాన్ని శాంతివనం రన్నర్ సభ్యులు విజయవంతంగా పూర్తి చేశారు. పూణేలో భారమతి రన్నింగ్ సొసైటీ ఆధ్వర్యంలోజూలై 27వ తేదీన 100 కిలోమీటర్ల ఆరోగ్య పరుగు పందెం నిర్వహించారు. ఈ పరుగు పందెంలో పోలీస్ ఇంటలిజెన్స్ లో సీఐ గా విధులు నిర్వహిస్తున్న "దుబ్బ కిషన్" శాంతివనం రన్నింగ్ గ్రూప్ సభ్యులు నాగభూషణం, వరదరాజులు పాల్గొని హైదరాబాద్ ఖ్యాతిని పూణె పురవీధుల్లో చాటి చెప్పారు. వీరు పూణే నుండి భారమతి వరకు 100 కిలోమీటర్ల పరుగును 12 గంటల 30 నిమిషాల్లో పూర్తి చేశారు. ఇలాంటి సాహసమైన పరుగు చేయడం అంటే వారికి ఇష్టం, దానికి వారు ప్రతి రోజు ప్రాక్టీస్ చేస్తూ వీరు పరుగుపైనే ధ్యాస నిలిపి ఈ పరుగు పందాన్ని పూర్తి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని వీరు కోరారు. ఈ పరుగు పందాన్ని పూర్తిచేసిన కిషన్, నాగభూషణ్, వరదరాజులను శాంతి వనం రన్నర్స్ సభ్యులు, ఇతర ప్రముఖులు, పలువురు క్రీడాకారులు అభినందించారు.

## సిగాచి బాధిత కుటుంబాలకు

# ఇప్పటికీ పరిహారం అందలేదు



పద్మక్రాంతి, జూలై 28 ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):

సిగాచి పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసారు. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచి ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటుంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటుంబాలకు రూ. లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలి అని డిమాండ్ చేశారు. సిగాచి కంపెనీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కోటి పరిహారం ఇవ్వకుంటే టెంట్ వేసి కూర్చొంటాం వారికి పరిహారం అందేదాక, న్యాయం జరిగేదాక టెంట్ తీయం. బాధితుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.

# అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



కొత్తూరు, 28 జులై (పద్మక్రాంతి ప్రతినిధి ):

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బ్యాగరి యాదయ్య ఇంటి నుండి పెంజర్ల రోడ్డు వరకు రెండు అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులను కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఇట్టి పైపు లైన్లకు సుమారు 12లక్షల రూపాయలు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ, మునిసిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు పి సోమ్లా నాయక్, పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, మాదారం నర్సింహా గౌడ్, జె అనిత శ్రీనివాస్ గౌడ్, కె జయమ్మ జనార్దన్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, కోస్గి శ్రీనివాస్, సి చంద్రకళ రాజేందర్ గౌడ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్, మాదారం కృష్ణ, జంగగళ్ల కృష్ణయ్య, కర్రోళ్ల లక్ష్మయ్య, రాఘవేందర్, జె యాదయ్య, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ (ఈస్ట్) కాలనీ నూతన కమిటీని సన్మానించిన సుభాష్ నాయక్

**కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచన**





మేడిపల్లి, పద్మక్రాంతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరిని కలుపుకొని ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ ఈస్ట్ నూతన అధ్యక్షుడు కృష్ణ కాంత్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, కోశాధికారి యాకోబ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోటేశ్వరరావు, మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

పద్మక్రాంతి, జులై 28,( కల్వకుర్తి ప్రతినిధి ):



హైదరాబాదులోని నంది నగర్ కాలనీలో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వచ్చే స్థానిక ఎన్నికల పై నియోజకవర్గంలో దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

## కేంద్ర మంత్రిగా జైపాల్ రెడ్డి సేవలు

# మరువలేనివి.

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



పద్మక్రాంతి, జులై 28,(కల్వకుర్తి ప్రతినిధి):

కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి దేశానికి, రాష్ట్రానికి, మన ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు.

నియోజకవర్గంలోని వెల్దండ మండలంలో కొట్ర గేట్ వద్ద మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి అయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్ర మంత్రిగా జైపాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని వారు గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో, రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న, కాసు శ్రీనివాస్ రెడ్డి



తలకొండపల్లి, జూలై 28, (పద్మక్రాంతి):

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా గుంతల మయంగా మారిన లింగరావుపల్లి వయా పడకల్ రోడ్డుకి తమ సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సొంత నిధులతో సహాయ సహకారాలను ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, డిప్యూటీ సర్పంచ్ పార్దేపురం మణికంఠ యాదయ్య, బాల్ రెడ్డి, బొచ్చుపల్లి రాములు, రమేష్, భాస్కర్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## మాజీ ఎమ్మెల్యే సహకారంతో పోచమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం అందజేత



పద్మక్రాంతి, జులై 28,(కల్వకుర్తి ప్రతినిధి) :

కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 50 వేల రూపాయలను స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ శ్రీశైలం, మాజీ మార్కెట్ ఛైర్మెన్ సింగం విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, భగత్ సింగ్, బొట్టు రాజు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డిని కలిసిన విజయ డైరీ సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి.

తలకొండపల్లి, జూలై28, (పద్మక్రాంతి):



తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన విజయ డైరీ సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న విజయ పాల డైరీలకు పాల నాణ్యతను తీసే మిషన్లను ఇవ్వాలని కోరారు. గ్రామాలలో మిషన్లు, పాల క్యాన్లు సరిపడా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు, ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు పాల బిల్లులు సకాలంలో ప్రభుత్వం ఇచ్చేలా చూడాలని కోరారు. అదేవిధంగా నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ఎప్పటికప్పుడు వచ్చేలా చూడాలని కోరారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేలా తగిన కృషి చేసి తగినన్ని నిధులు కేటాయించాలని వారు కోరారు. హరి మోహన్ రెడ్డి స్పందించిన రాష్ట్ర చైర్మన్ సకాలంలో బిల్లులు, మిషన్లలు, పాల క్యాన్ లు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం.

- అచ్చంపేట మండలంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ.
- ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ.





అచ్చంపేట, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.
సోమవారం అచ్చంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అయన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కేసీఆర్ కు అధికారం అప్పగిస్తే బతుకులు బాగుపడతాయని భావించి రెండుసార్లు గెలిపించినా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు.
రైతులందరికీ రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు , రైతు భరోసా, రైతుబీమా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సివిల్ సప్లై శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వర్ష కాలంలో ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి తప్పని మంచినీటి గండం

- వారం రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేస్తున్న లైన్ మెన్ లు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వాటర్ లైన్ మెన్లు
- తమకేమి పట్టదని వ్యవహరిస్తున్న మేనేజర్
- గంటసేపు వచ్చే నల్లానీళ్లు కోసం రాత్రంతా జాగరణం
- ఎప్పుడొస్తుందో తెలియని నల్ల నీటి కోసం రోజుల తరబడి ఎదురుచూపులు.....?
- మోటర్ లేకుంటే చుక్క నీరు రాదు
- బడా...బాబులు నివాసముండే పెద్ద పెద్ద అపార్ట్మెంట్లకు, విల్లాలకు పుష్కలంగా నీటి సరాఫరా
- నీటి బిల్లులు చెల్లిస్తున్న నీటి సరఫరా ఎక్కడ.......?
- రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు
- అధికారులపై తీవ్రంగా మండిపడుతున్న ఇంద్రారెడ్డి నగర్ వాసులు
- పత్రికల కథనాలకు స్పందించని జలమండలి అధికారులు
- ప్రజలకు మంచినీరు అందించటంలో జలమండలి అధికారులు పూర్తిగా విఫలం




పద్మక్రాంతి జూలై 28 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ బోర్డు మణికొండ డివిజన్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కిస్మత్ పూర్ సెక్షన్ యందుగల ఫీరం చెరువు ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి వర్ష కొలంలో కూడా నీటి కష్టాలు తప్పడం లేదు. గత ఐదేళ్ల క్రితం గ్రామపంచాయతీ సర్పంచులు ఉన్నప్పుడే మంచినీరు పుష్కలంగా సరఫరా జరిగేది. రోజు విడిచి రోజు నీళ్లను సరాఫరా చేయాల్సిన జలమండలి అధికారులు గంట సేపు వచ్చే నల్లా వారానికి ఓసారి వస్తే ఎలా బ్రతికేది అంటూ కాలనీ వాసులు అధికారులపై మండిపడుతున్నారు.లైన్ మెన్ లు వారానికోసారి నీళ్లు తమ ఇష్టారాజ్యంగా నల్లా వదులుతున్న కిస్మత్ పూర్ మేనేజర్ ఏమాత్రం పట్టించుకోవటం లేదని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుంచి ఇంద్రారెడ్డి నగర్ కాలనీ వాసులకు నీటి కష్టాలు తప్పడం లేదు. జలమండలి అధికారుల ప్రజలకు మంచినీటిని అందించడంలో పూర్తిగా విఫలం చెందారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, అధికారుల అలసత్వం కారణంగా ప్రజల నీటి కష్టాలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

### వారానికోసారి నీటి సరఫరా చేస్తే ఎలా......?

అన్ని కాలనీలకు, బస్తీలకు సక్రమంగా రెండు రోజులకు ఓసారి నీటి సరఫరా చేస్తున్నమని అధికారులు ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు.వారానికోసారి గంట సేపు వచ్చే నీళ్లు ఎప్పుడు వస్తాయో?కూడా తెలియని పరిస్థితి నెలకొంది. అది రాత్రిపూట ఏ క్షణం నల్లా వస్తుందోనని రాత్రంతా నల్లా కోసం జాగరణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఇక్కడి కాలనీ వాసులు అంటున్నారు. పేదలు నివాసం ఉంటున్న ఈకాలనీ వాసులు పగటిపూట కూలి నాలీ పనులకు, ఉద్యోగాలకు వెళ్లిన తర్వాత లైన్ మెన్ లు నల్లా కనెక్షన్ వదులుతారు. వేళా పాలా లేకుండా వాటర్ లైన్ మెన్లు అంతా మా ఇష్టం అనే రీతిలో వ్యవహరిస్తున్నరని ఇక్కడి కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. నల్లా ఎప్పుడు వస్తుందని లైన్ మెన్ల ను అడిగితే పైనుంచి నీళ్లు ఎపుడు వస్తే అప్పుడు వస్తుందని సరైన సమాధానం చెప్పడం లేదని ప్రజలు విమర్శిస-త్తున్నారు.

### సక్రమంగా నీళ్లివ్వకుంటే బిల్లులు ఎందుకు చెల్లించాలి

గ్రామ పంచాయతీ కాలంలో పుష్కలంగా నీటి షరాఫరా చేసేవారు కాని నయా పైసా చెల్లించక పోయేది కాని ఇప్పుడు వారానికోసారి గంట సేపు వచ్చే నీటికై బిల్లులు ఎందుకు చెల్లించాలని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.జలమండలి అధికారులు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాల్సి ఉండగా వారానికి ఓసారి ఇచ్చే నీటికి బిల్లులు నల్లా బిల్లులు మాత్రం ముక్కు పిండి మరీ వసూలు చేస-త్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస-త్తున్నారు. సక్రమంగా నీటి సరఫరా చేయలేని జలమండలికి బిల్లులు ఎందుకు చెల్లించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ట్యాంకర్ బుక్ చేస్తే మూడు రోజులకు డెలివరీ

సకాలంలో మంచినీటిని అందించకపోవటంతో కనీసం వాటర్ ట్యాంకర్ బుక్ చేసుకుంటే అది కూడా మూడు రోజులకు డెలివరీ అవుతుందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.వేళకు నల్లారాక,ట్యాంకర్ రాక ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రైవేట్ ట్యాంకర్లకు 5000 లీటర్ల ట్యాంకర్ కు 1500 రూ. ల నుంచి 2000 రూ. లు,30000 లీటర్ల ట్యాంకుకు 5000 నుంచి 6000 రూ. లు వరకు వసూలు చేస్తున్నారు. దీంతో సంపాదించింది అంతా ట్యాంకర్లకే పెట్టుకోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వెలిబుచ్చుతున్నారు.సకాలంలో మంచినీటి సరఫరా చేయడంలో అధికారులు విఫలం చెందటంతోనే ప్రైవేట్ ట్యాంకర్లు ఆశ్రయించాల్సి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అంతా మాయిష్టం- వాటర్ లైన్ మెన్ లదే రాజ్యం

కస్మత్ పూర్ సెక్షన్ యందు పని చేసే వాటర్ లైన్ మెన్ లు రాజ్యమేలుతున్నారు.అంతా మాయిష్టం.... మమ్మల్ని ఏవరు ఎం చేయలేరు అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు. నీటి సరఫరా విషయంలో లైన్ మెన్లు వేళాపాల లేకుండా తమకు ఇష్టం వచ్చినప్పుడు, ఏ ప్రాంతానికి, ఏ సమయంలో నీటి సరఫరా ఎప్పుడు చేస్తారో వారికే తెలియని పరిస్థితి నెలకొంది. లైన్ మైన్లులను నల్ల ఎప్పుడు వస్తుందని ఎవరైనా ప్రశ్నిస్తే పైనుంచి నీళ్లు ఎప్పుడు వస్తే అప్పుడు వస్తాయని ప్రజలకు సరైన సమాధానం కూడా ఇవ్వడం లేదని లైన్ మెన్ లు నిర్లక్ష్యంగా, దురుసుగా మాట్లాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడి సెక్షన్ మేనేజర్ గాని, వర్క్ ఇన్స్పెక్టర్లుగాని చెప్పినగాని, ఫోన్ చేసిన గాని పోన్ ఎత్తకుండా వారి మాట లైన్ మెన్లు వినిపించుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఎందుకంటే లైన్ మెన్లు జలమండలి యందు పని చేస్తున్న వారికి జీతాలు మాత్రం మున్సిపల్ కార్పొరేషన్ చెల్లిస్తుంది. ఈకారణంగానే లైన్ మెన్లు అధికారులు చెప్పినట్లు వినటం లేదని జలమండలి అధికారులే అంటున్నారు.కనుక జలమండలి విభాగంలో పనిచేసే లైన్మెన్లు లకు చెల్లించే జీతాలు జలమండలి నుంచి చెల్లిస్తేనే తమ మాట వింటారని జలమండలి కి చెందిన ఓ అధికారి అన్నారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నత అధికారులు స్పందించి సకాలంలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.




### ఆగస్టు 15 నుంచి 3 రోజులకు ఓసారి

## మంచినీరు సరఫరా

**- హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మణికొండ డివిజన్ జిఎం డి శ్రీనివాస్ రెడ్డి**

కిస్మత్ పూర్ సెక్షన్ యందు ప్రస్తుతం కాలనీలు పెరగాయి కాని అందుకు అనుగుణంగా పైనుంచి వస్తున్న నీరు మాత్రం పెరగలేదు. ఈ కారణంగా రెండు రోజులకోసారి జరిగే నీటి సరఫరా వారం రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుంది.అందుకే నీటి సమస్య తలెత్తుతుంది. గత కొద్ది రోజుల క్రితం జరిగిన బోర్డు మీటింగ్ లో అదనపు నీరు అందిస్తామని ఉన్నతాధికారులు చెప్పారు. ఆగస్టు 15 తర్వాత మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తాం. వీలైనంతవరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి.

## ఎంపీడీఓ, ఎమ్మార్వో లకు వినతిపత్రం అందించిన సాధన కమిటీ ప్రతినిధులు.



అమ్రాబాద్, జులై 28, (పద్మక్రాంతి):

వికలాంగులకు రాబోయో "స్థానిక సంస్థల్లో చత్తీస్ఘడ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రల్లో మాదిరిగా ప్రాతినిద్యం కల్పించె విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని ఎంపీడీఓ, ఎమ్మార్వో లకు వినతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక సంస్థల ప్రాతినిద్య సాధన కమిటీ అమ్రాబాద్, పదరా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాలను అందజేసారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్లు, జిల్లా పరిషత్లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవ-సరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాల కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని సూచించారు.
ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జిల్లా కన్వీనర్. రాజశేఖర్, ఎన్పీ ఆర్డి ఇండియా జిల్లా అధ్యక్షులు శంకర్, పదర మండల కన్వీనర్ కె. ఆంజనే-యులు. పదరా మండలం కో కన్వీనర్ పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శి. బి సైదులు. దివ్యాంగుల నాయకులు విజయ్ కుమార్, శేఖర్, మల్లేష్, కోటయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# 7వ గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి పీతినిధి):



సోమవారం హైదరాబాద్ లోని డిఎస్ఎస్ భవన్ లో జరిగిన 7వ గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.గిరిజన సంక్షేమం, అభివృద్ధి అనే అత్యంత కీలకమైన అంశంపై చర్చించిన ఈ సమావేశం లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ
ఆసిఫాబాద్, ఆదిలాబాద్ రోడ్డు తక్షణ పునర్నిర్మాణం చేపట్టాలని అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఆసిఫాబాద్ నియోజక వర్గం లో చాలా మంది అత్యంత నిరుపేదలు ఉన్నారు, అడ్వాన్స్ లేకుండా ఇండ్ల నిర్మాణం సాధ్యం కాదు కావున లబ్ధిదారులకు అందరికి ఒక లక్ష అడ్వాన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.
రాష్ట్ర గిరిజనుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సమావేశం ద్వారా గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై లోతైన చర్చలు జరపాలని, గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రవాణా సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలు తీర్చడంలో చాలా వెనుకబడి ఉన్నాము అని అన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు, పోడు భూముల సమస్య పరిష్కారం, గిరిజన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ వంటి అంశాలపై కూడా మనం దృష్టి సారించాలి అని అన్నారు.
గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడటం, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు.గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించాలి, తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని అన్నారు.ఈ సమావేశంలో సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని,వాటిని పకడ్బందీగా అమలు చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం మనం చేసే ప్రతి ప్రయత్నం వారికి చేరువ కావాలి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 11న గిరిజన హక్కుల గర్జనను జయప్రదం చేయాలి.

## కరపత్రాలను విడుదల చేసిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మనాయక్.



**ఆమ్రాబాద్, జూలై 28, పద్మక్రాంతి:**

ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తండాలు, మండల కేంద్రాల్లో గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 11వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు గిరిజన హక్కుల గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం ధర్మనాయక్ ప్రొఫెసర్ శంకర్ నాయక్ పూర్యా నాయక్, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హేము నాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వి. రామ్ కుమార్ నాయక్, మీర్పేట చందానగర్ తాను నాయక్ విగ్రహం దగ్గర విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించిందన్నారు. అందులో భాగంగా గిరిజనులను చైతన్యం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా గిరిజన హక్కుల దినోత్సవంగా జరుపుతున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగంలో ఆదివాసీ గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సవరణ చట్టాన్ని 2023లో ఆమోదించిందని ఆరోపించారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు ఉద్యమ కార్యాచరణను ఆగస్టు 11న జరిగే గిరిజన హక్కుల గర్జన లో ప్రకటిసామని తెలిపారు. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాన్య నాయక్, బన్సీలాల్ , గోపాల్, భాష ,శంకర్, శ్రీనివాస్, నగేష్, రామ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ధైర్యమే కాపడుతుంది

- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు ఖాజా పాషా (లడ్డు)కు పరామర్శ



**షాద్ నగర్, 28 జులై ( పద్మాక్రాంతి ప్రతినిధి ):**

మనిషి మానసికంగా ధైర్యంతో ఉండాలి కొన్ని సందర్భాలలో ధైర్యమే మనల్ని కాపడుతుందని అని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన షాద్ నగర్ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)ను పరామర్శించారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని జర్నలిస్ట్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదం సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్.బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్,శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు,బాదేపల్లి గోపాల్ గౌడ్, రవీందర్ రెడ్డి,తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న చేవెళ్లలో జరిగే పెన్షన్ దారుల సభకు పెన్షన్ దారులందరూ తరలి రావాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ



**పద్మక్రాంతి జూలై 28 (చేవేళ్ల, ప్రతినిధి):**

ఆగస్టు 2న చేవెళ్లలో జరిగే పెన్షన్ దారుల సభకు పెన్షన్ దారులందరూ తరలి రావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన,రంగారెడ్డి జిల్లా ఇంచార్జి కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో పెన్షన్ దారులతో చైతన్య సమావేశం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు బి మనోహర్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.....కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడాలని కోరుతూ పెన్షన్ పెంపు కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటం గురించి వివరిస్తూ పెన్షన్దారులందరూ పోరాటంలో భాగ స్వాములు కావాలన్నారు.

**సిహెచ్ పిఎస్ గ్రామ నూతన కమిటి**

సిహెచ్ పిఎస్ కేతిరెడ్డిపల్లి గ్రామ నూతన కమిటి అధ్యక్షులుగా గోల్లూరి అనిత రెడ్డి (వితంతువు) ఉపాధ్యక్షులుగా బైండ్ల లక్ష్మమ్మ, మహ్మద్ ఫర్జానా బేగం ప్రధాన కార్యదర్శిగా బండి అమృత కార్యదర్శులుగా అంతమల్ల అండాలు,గుడిసె యశోదలు ఎన్నికయ్యారు.

**వృద్ధుల నూతన కమిటీ**

వృద్ధుల నూతన కమిటీ అధ్యక్షులుగా బైండ్ల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా గుడిసె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా జి.యాదయ్యలు ఎన్నికయ్యారు.

విహెచ్ పిఎస్ గ్రామ కమిటి విహెచ్ పిఎస్ గ్రామ కమిటి గ్రామ అధ్యక్షులుగా అంతమల్ల హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ నబీ, ప్రధాన కార్యదర్శిగా చనువల్లి కృష్ణలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దార్గుపల్లి రాజు మాదిగ, గ్రామానికి సంబంధించిన వృద్ధులు, వితంతువులు, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజాపూర్ కట్టమైసమ్మ అమ్మవారి బోనాలు.



**ఆదిభట్ల, జూలై 28, పద్మక్రాంతి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇంజాపూర్ లో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, ఆపిల్ ఎవెన్యూ కాలనీ, సాయినాథ్ కాలనీ వాసులు కన్నుల పండుగగా ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి బోనాలు జరిగాయి. ఈ బోనాల ఉత్సవాలలో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈసందర్భంగా శ్రీరంగపురం కాలనీ పచ్చిపాల ముత్యమమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వల్ల ఆయా కాలనీలకు రోడ్డు తీయడంతో కాలనీ ప్రజలు సంతోషంగా కట్ట మైసమ్మకు బోనం సమర్పించారు. ఈసందర్భంగా అమ్మవారీ చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజపూర్ ఆయా కాలనీ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి.

- సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు, 10 నెలల కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని, వెంటనే వంటకు అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగానే సరఫరా చేయాలని, కొత్త మెనూకి అనుగుణంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి,అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని డి.ఆర్.ఒ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాకు సీపీఎం పార్టీ నాయకులు దుర్గం దినకర్, ముంజం ఆనంద్ కుమార్, తమ పూర్తి మద్దతును తెలియజేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్రంగి శారద, పాగిడి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం, కార్మికులకు అవసరమైన గ్యాస్ ను సబ్సిడీలు ప్రభుత్వమే ఇవ్వలన్నారు. ఈ.ఎస్.ఐ పి.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ వేతనాలు, 10 నెలల కోడి గ్రుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం బిల్లుల నిర్వహణను యుకుబేర్ నుండి మినహాయించాలి అని అన్నారు.పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి అని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలి అని అన్నారు.కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలి అని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10,000/-ల వేతనం పెంచి




అమలు చేయాలి అని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ ఆపాలి అని అన్నారు.నగదు బదిలీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి అని అన్నారు.కార్మికులుగానే కొనసాగించాలనీ డిమాండ్ చేసారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికి,ఆగష్టు 6వ తేదిన విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు,మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పల్గిన్నారు.

## నాగారం మండల కేజీబీవీ భవనాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే మందుల సామేల్



**నాగారం, జూలై 28 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి) :**

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఉన్న నాగారం మండలం కేజీబీవీ భవనాన్ని సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ.రమేష్, సీజీడీవో టి.పూలన్ ఎంఈవో వాసం ప్రభాకర్,ఏఈ ఓబ్లేష్, రంగారావు, ఎస్.వో. ఎండీ షరీన్, ఉపాధ్యాయినిలు పుష్పలత, సునీత, శ్రీలత, మహేశ్వరి, వెంకటరమణ, మౌనిక, సౌజన్య, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ బాధితులకు అండంగా బీఆర్ఎస్ పార్టీ

**పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ , కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ని ఆశ్రయించిన బాధిత కుటుంబ సభ్యులు..**

**బాధిత కుటుంబం తో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ని కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీష్ రావు .**

**పటాన్ చేరు,జూలై 28,(పద్మ క్రాంతి):**

పటాన్ చెరు నియోజకవర్గం పాశంమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పేలుడు ఘటన జరిగి నెల కాలం గడుస్తున్నా సరైన సమాచారాన్ని నేటి వరకు అందించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్షధోరానికి నిదర్శనం అని ఆయన మండిపడ్డారు. పరిశ్రమలో పేలుడు ఎందుకు జరింగిందో దానికి గల కారణాలను గానీ,మరణించిన వారి సంఖ్య గానీ,గాయపడిన వారి సంఖ్య గానీ పూర్తిగా కనిపించకుండా పోయిన వారి ఆచూకీ తెలియజేయడంలో అటు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి 1 కోటి రూపాయలు గాయపడిన వారికి 50 లక్షల రూపాయలను ఇస్తామని సీఎం ప్రకటించి వెళ్ళిపోయారే గానీ వాస్తవానికి ఏ ఒక్కరికి కూడా పూర్తి స్థాయిలో నష్టపరిహారాన్ని అందించలేదు. తక్షణ సహాయం కింద 15 లక్షల రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు అందించాం అని చెపుతున్నారే కానీ ఇంతవరకు చెక్కులు తమ ఖాతాలో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు . చనిపోయిన వారి కుటుంబాలకు వారి ఆత్మీయుల మృతదేహాలను కూడా అప్పజెప్పకుండా %ఐచీూ% పరీక్ష ద్వారా మ్యాచ్ అయిన వారి కుటుంబ సభ్యుల ఆనవాలను అట్ట డబ్బాలో వేసి ఇవ్వడం ఏంటి ?మిస్సింగ్ లో ఉన్న 8 మంది కుటుంబాలకు ఇంతవరకు కనీసం ఆనవాలను కూడా ఇవ్వలేదు అసలు మిస్సింగ్ అని అంతా సులభంగా ఎలా





చెప్పగలిగారు అని ఆయన ప్రశ్నించారు. సీఎం ప్రకటించిన 1 కోటి రూపాయల నష్టపరిహారాన్ని బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో అందించేవరకు వారి పక్షాన పోరాడుతూనే ఉంటామని ఇదే రకంగా నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్,నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మా రెడ్డి,జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు,ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి, బాధిత కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకే అధిక ప్రాధాన్యం.

- జిల్లా ఎస్పీ ఐపీఎస్, డి. జానకి.





**పద్మక్రాంతి, జులై 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:**

ప్రజల సమస్యలకు చట్టపరమైన పరిష్కారాలు కల్పించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ఓ విశ్వసనీయ వేదికగా మారుతోందన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో, ఓ వృద్ధ మహిళ మెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన జిల్లా ఎస్పీ డి. జానకి తనే ఆఫీస్ కిందికి వచ్చి ఆమెను వ్యక్తిగతంగా కలుసుకుని, ఆమె ఫిర్యాదును స్వీకరించి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ఘటన ద్వారా, పోలీసు శాఖ ప్రజల పట్ల చూపుతున్న మానవీయ దృక్పథానికి నిదర్శనమన్నారు. మొత్తం 13 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయని, ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# సిపిఐ జిల్లా 17వ మహాసభను విజయవంతం చేయండి

▪ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం



పద్మక్రాంతి జూలై 28 (చేవేళ్ల, ప్రతినిధి):

ఆగస్టు 2వ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 17వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభు లింగం పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. ప్రభు లింగం హాజరై మాట్లాడుతూ......ఈ మహాసభ 400 మంది డెలిగేషన్ హాజరవుతారన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి హాజరవు- తున్నారని, ఈ మహాసభలో నూతన కౌన్సిల్ కార్యవర్గము నూతన కార్యదర్శిని ఎన్నుక జరుగుతుందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణము పార్టీని బలోపేతం చేయడం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ దిశగా నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి సుభాన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడుఎండి మక్బూల్, డాక్టర్ షౌరీలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, లలిత, పోచయ్య, ఒగ్గు సత్యనారాయణ, మల్లయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులు

- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన
- ఎమ్మెల్యే మందుల సామేల్
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నాగారం, జూలై 28 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి):

నాగారం మండలం పరిధిలోని ఫణిగిరి ఆనంద గార్డెన్ లో సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నూతన రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీవో కె.మారయ్య, వివిద శాఖల అధికారులు, తొడుసు లింగయ్య ,చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంట్ల సురేందర్ రెడ్డి, పేరాల వెంకన్న, వంగూరి నాగార్జున, కన్నెబోయిన రమేష్, వంగూరి నరేష్, వంగూరి సోమయ్య , ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు ... ఆహ్వానం




పాపన్నపేట, జూలై. 28 (పద్మక్రాంతి)

టాస్ ఓపెన్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని ఓపెన్ స్కూల్ పాపన్నపేట కో ఆర్డినేటర్ రియాజ్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 2025-26 కు పది,ఇంటర్ లో ప్రవేశాలకు అడ్మిషన్ కోసం అపరాధ రుసుం లేకుండా గడువు లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై అదనపు కలెక్టర్ పర్యవేక్షణ.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి ):

అసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీ అమలు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆసిఫాబాద్ నియోజకవర్గం లో పర్యటించి ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, తదితర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాలల్లో పోషకాహార భోజనం,త్రాగునీటి వసతి, విద్యా బోధనపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.




# నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేస్తాం: డీఎస్పీ వెంకటేశ్వర్లు.

పద్మక్రాంతి, జులై 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మహబూబ్ నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరన్నపేటలో ప్రజా భద్రత, పోలీసు బాధ్యత"కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ వెంకటేశ్వర్లు కాలనీ పెద్దలు, యువకులతో కలిసి సుదీర్ఘంగా మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు, మా- రుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ....

పోలీసుల ఉనికి మీభద్రత కోసం చట్టపరంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకమని, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారని,ఇది జీవితాంతం ఒక మచ్చగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు బైండోవర్ తప్పదని చెపా- ్పరు.

కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐలు సీనయ్య, రషీద్, ఏఎస్ఐ మహమ్మద్ ఆరిఫ్, నవాజ్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుజాత, వీరన్నపేట కౌన్సిలర్ సయ్యద్ మోసిన్, కాలనీవాసులు, యువకులు భారీగా పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి.



పద్మక్రాంతి, జులై 28, మిడ్జిల్:

కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సూదిని జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యారని గుర్తు చేశారు.

ఎంపీ మొదటిసారిగా 1984లో మహబూబ్‌నగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ నెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# షీ టీం అవగాహన కార్యక్రమం.

▪ వాంకిడి మండల ఏఎస్ఐ పోశెట్టి.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి ):




వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళల భద్రతపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏఎస్ఐ పోశెట్టి, షీ టీం సభ్యులు విద్యార్థులకు భద్రత చట్టాలు, ఆపద సమ- యంలో స్పందన డయల్ 100, సోషల్ మీడియా జాగ్రత్తలు, ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలను వివరించారు. వేధింపులు ఎదురైతే వెంటనే షీ టీం నెంబర్ 8712670564 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# విజయ డైరీ ప్రక్షాళనతో నష్టాల నుండి లాభాల వైపు విజయ డైరీ పయనిస్తాం.

పాడి రైతుల శ్రేయస్సుయే ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి.



పద్మక్రాంతి, జులై 28, మిడ్జిల్:

విజయ డైరీ ప్రక్షాళనతో డైరీని నెలకు 10 కోట్ల నష్టాల నుంచి రెండు కోట్ల నష్టంకు తగ్గించామని, రాబోయే రెండు మూడు నెలల్లో ఆ రెండు కోట్ల నష్టాన్ని కూడా అధిగమించి విజయ డైరీ లాభాల్లో బాటలో నడిపిస్తామని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. సోమవారం మిడ్జిల్ మండల పరిధిలోని బోయిన్ పల్లి గ్రామంలో పాలసీతలికరణ కేంద్రం డిఎంసియులో విజయ డైరీ ఉ మ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పాల సేకరణ కేంద్రాల అధ్యక్షుడు కార్యాలయం కార్యదర్శిల సర్వేసభ్య సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విజయ డైరీ రైతులకు పాలు పోసిన వెంటనే వారికి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 100 కోట్ల విడుదల చేయించి పెండింగ్ బకాయి బిల్లులను చెల్లించి రెగ్యులర్ గా చెల్లిస్తున్నామని ఈ సందర్భంగా పాలసీతలీకరణ ఆవరణలో మొక్కలు నాటి సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వం దేశంలోనే అత్యధిక ధరను రాష్ట్రంలోని విజయ డైరీ రైతులకు అందించిందని కానీ అదే స్థాయిలో మార్కెట్లో అమ్మలేకపోయిందని, దీంతో విజయ డైరీ నష్టాల్లో కూరుకుపోయిందన్నారు.రైతులు ఆవుపాలను కాకుండా బర్రె పాలను అధికంగా విజయ డైరీ కి పంపేందుకు కృషి చేయాలని విజయ అమ్మకాలు పెరగడానికి కావలసిన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిఎం మధుసూదన్, విజయ డైరీ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కవిత జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, మహబూబ్నగర్ డిడి శ్రీనివాసులు మేనేజర్ శ్రీనివాసులు మండల పశువైద్యాధికారి శివరాజ్ సూపర్వైజర్ యాదయ్య పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చుతున్న కాంగ్రెస్.



పద్మక్రాంతి, జులై 28, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:

కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్దే లక్ష్యంగా సాగుతుందని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిల చిత్రపటానికి విద్యార్థులు, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఒక్క చదువు మాత్రమే చిరస్థాయిగా నిలిచిపోయే ఆస్తి అని ఆయన స్పష్టం చేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ..చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అందుకే మహబూబ్ నగర్ లో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వసంత, సిజె బెనహార్, సాయిబాబా, రాములు యాదవ్, అజ్మత్ అలి, నవనీత, అవేజ్, సంజీవరెడ్డి, నవనీత, ఏర్పుల నాగరాజు, అలీం, ఫైసల్ , దోమ పరమేశ్వర్, ఇసా ఆమోది, విద్యార్థి సంఘాల నాయకులు ఆయేషా, సంతోష్, సురేష్, మహ్మద్ ఫజల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 25, 416 రేషన్ కార్డుల పంపిణీ.

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి ):



కొమరం భీమ్ అజిఫాబాద్ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు 25,416 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ సోమవారం తెలిపారు. జులై 28 నుంచి ఆగష్టు 5 వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అర్హుడైన లబ్ధిదారుడికి కార్డు అందేలా తాసిల్దారులు సక్రమ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# పార్టీ నమ్ముకున్న నాయకులకు న్యాయం జరగాలి.

▪ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్.

పద్మక్రాంతి, జులై 28, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



బీజేపీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా జరిగిన పరిణామాలపై బిజెపి పార్టీ అంతర్గత వివాదాలపై సరైనవి కావన్నారు.

గత 14 నెలలుగా పార్టీ కార్యక్రమాల నుంచి దూరంగా ఉన్న కొందరు నేతలు ఒక్కసారిగా ఫిర్యాదుల ఆధారంగా హడావిడి చేయడం వల్ల పార్టీలో అంతర్గత కలహాలు ఉద్భవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన కార్యకర్తలు అభిమానులు శ్రమించి పార్టీకి ముందుకు నడిపించడమే కాకుండా ప్రతి కార్యక్రమాన్ని పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. అలాంటి వారిని పక్కనపెట్టి ఇతరుల పర్యవేక్షణలో ఫిర్యాదులు ఆధారంగా చర్యలు తీసుకోవడం సరైనది కాదని వారు అన్నారు. ఇది రెడ్డి బీసీ ఘర్షణ అవాస్తవమని బీసి సంఘాలు బిజెపి అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం పోస్టర్ల విడుదల.

▪ డిసిపిఓ బుర్ల మహేష్.




కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 28,(పద్మక్రాంతి ప్రతినిధి ):

ఆసిఫాబాద్ జిల్లా జనకాపూర్ లోని బాల రక్ష భవన్లో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని షూర్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన పోస్టర్లను సోమవారం డిసిపిఓ బుర్ల మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మానవ అక్రమ రమణా విషయంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను గమనించి 1098,100,112 వంటి ఎమర్జెన్సీ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బాల రక్ష భవన్ సిబ్బంది ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిల ప్రతిభ

▪ సబ్-జూనియర్-జూనియర్ సీనియర్ ఖేలో ఇండియా సిటీ వుషు ఉమెన్స్ లీగ్ -2025



కొత్తూరు, 28 జులై (పద్మక్రాంతి ప్రతినిధి ):

జూలై 27న సంగారెడ్డిలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ లో కొత్తూరు గ్రామానికి చెందిన ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ హాజీ మాస్టర్ విద్యార్థిని నిధా రియాజ్ తాలూ సీ చెంక్వాన్ సబ్ జూనియర్ పోటీల్లో బ్రౌన్స్ మెడల్ కైవసం చేసుకున్నారు. షాన్ షు పోటీల్లో కే ప్రతిష్ట విద్యార్థి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒమర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వేముల సతీష్,టోర్నమెంట్ ఆర్గనైజర్ పొచ్చయ్య,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావీద్ ఖాన్, ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు



దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.



# అప్పుడే ఓటిటీలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరుత్సాహ పరుస్తుంది.




# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్




సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది.

సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.



# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.